


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 242 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 9 జనవరి 2026 | వెల : 4/-




## డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

- హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులు
- నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి
- ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు



## దేశంలో 49 లక్షల టైఫాయిడ్ జ్వరం కేసులు నమోదు

- టైఫాయిడ్ జ్వరం సోకినవారిలో 7.3 లక్షల మంది ఆస్పత్రిలో చేరారు
- బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ద్వారా టైఫాయిడ్ జ్వరం వస్తుంది
- కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరుగుతున్నది
- ఒకటి నుంచి మూడు వారాల్లోగా లక్షణాలు కనిపిస్తాయి



### రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి

## ఏం అన్నాడో నేనూ అదే అన్నాను

- రాహుల్ గాంధీ పప్పు కాదు, ముద్దపప్పు అని రేవంత్ రెడ్డి అన్నారన్న కేటీఆర్
- ఇప్పుడు నేనూ ముద్దపప్పు అన్నానని చెప్పిన కేటీఆర్
- రేవంత్ రెడ్డిని విమర్శించిన తర్వాత తనను అనాలన్న కేటీఆర్

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమని సంబోధించారో, తాను అదే వ్యాఖ్య చేశానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 'పప్పు' కాదని, 'ముద్దపప్పు' అని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు తాను కూడా అదే పదం ఉపయోగించానని ఆయన స్పష్టం చేశారు. "రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అసభ్యకర పదాలు మాట్లాడితే కోపం వచ్చి, నేను కూడా రాహుల్ గాంధీని ఒక మాట అన్నాను. నా వ్యాఖ్యలపై కాంగ్రెస్

- మిగతా3లో

# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర



- గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి
- దేశవ్యాప్తంగా దీనికి గుర్తింపు లభించింది
- దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారు
- పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉంది
- ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉంది
- వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశాం

హైదరాబాద్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, దేశవ్యాప్తంగా దీనికి గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు గాంధీభవన్‌లో పీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని..

- మిగతా3లో

## అమెరికా నౌకలను ముంచేస్తాం...

- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్
- ఇది సముద్రపు దొంగతనమంటూ రష్యా తీవ్ర విమర్శ
- వెనెజువెలాపై ఆంక్షల అమలులో భాగంగానే ఈ చర్య
- వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా



# వ్యవసాయ వర్సిటీలో వెలుగులోకి వచ్చిన ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారం

**విచారణకి ఆదేశం..**

**నలుగురు వర్సిటీ సిబ్బంది సస్పెన్షన్..**

**సుమారు 35మంది ఇన్ సర్వీస్ బీఎస్సీ అగ్రికల్చర్ అభ్యర్థుల డిస్మిస్**

**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడవ సంవత్సరం బీఎస్సీ(అగ్రికల్చర్) కోర్సు చదువుతున్న సుమారు 35మంది ఇన్ సర్వీస్ అభ్యర్థుల ప్రవేశాలను రద్దు చేసి,వారిని తిరిగి వ్యవసాయశాఖకి పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,ఇతర అధికారులతో కలసి జగిత్యాల వ్యవసాయ కళాశాలని సందర్శించారు.వివిధ రకాల రికార్డుల పరిశీలన,సీసీ ఫుటేజ్ ల ఆధారంగా సెమిస్టర్ ఫైనల్ పరీక్షల ప్రశ్న పత్రాలు లీకు అవుతున్నట్లు అనుమానించారు..ఈ అంశాన్ని సమగ్రంగా విచారణ చేసేందుకు ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు.ఈ కమిటీ అన్ని కోణాల నుంచి విచారణ నిర్వహించింది. వ్యవసాయశాఖలో ఏఈఓలుగా పని చేస్తూ వ్యవసాయ వర్సిటీలో ఇన్ సర్వీస్ కోటాలో 3వ ఏడాది బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న సుమారు 35మంది అభ్యర్థులు ఒక పథకం ప్రకారం సెమిస్టర్ ఫైనల్ పరీక్షల ప్రశ్న పత్రాలను వర్సిటీ సిబ్బంది సహకారంతో లీకు చేసి వాట్సాప్ గ్రూప్ లలో ఇతర వ్యవసాయ కళాశాలల విద్యార్థులకి పంపుతున్నారనీ,ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారిందని తేల్చారు. ఒక పథకం ప్రకారం కొన్నేళ్లుగా ఈ వ్యవహారం జరుగుతోందని నిర్ధారించారు.

వర్సిటీ ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తూ ఒక ఉన్నతాధికారి సహా నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా వ్యవసాయశాఖ నుంచి ఇన్ సర్వీస్ కోటా లో వచ్చిన సుమారు 35మందిని డిస్మిస్ చేస్తూ వారిని వ్యవసాయశాఖకి తిరిగి పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**ప్రక్షాళనే తదుపరి కర్తవ్యం..**

**ఉపకులపతి**



2014 నుంచి 2024 వరకూ పూర్తి స్థాయిలో విశ్వ విద్యాలయంలో ఉన్నత అధికారులు లేకపోవడంతో ఎన్నో అవకతవకలు జరిగాయని,ప్రశ్న పత్రాల లీకేజీ కుంభకోణం అందులో ఒకటనీ ఉపకులపతి అల్దాస్ జానయ్య పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వెంటనే ప్రక్షాళన మొదలు పెట్టి బాధ్యులైన వారిని సస్పెండ్ చేశామని వివరించారు.అవసరం అయితే సైబర్ నేరాల విభాగానికి ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ చేయాలని కోరతామన్నారు.ఈ అంశానికి సంబంధం ఉన్నవారిని వదిలి పెట్టబోమని,కఠిన చర్యలు తీసుకుంటామని,భవిష్యత్ లో ఇటువంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని ఉప కులపతి అల్దాస్ జానయ్య స్పష్టం చేశారు.అదే విధంగా ప్రస్తుత పరీక్షల విధానాన్ని సమగ్రంగా సమీక్షించి ఆధునిక టెక్నాలజీ సాయంతో అవసరం అయిన సంస్కరణలు తీసుకొని వచ్చి వ్యవసాయ విద్య లో నాణ్యతా ప్రమాణాలు పెంచుతామని అల్దాస్ జానయ్య ప్రకటించారు.

# పదవ తరగతి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల,జనవరి08(సూర్యరేఖ):** పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి,100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని,100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని,విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని,ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలుగు ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం,మాట్లాడటం,రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని,విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు.గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని,ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని హోటల్ కుందన లో మంచిర్యాల,నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత.భరోసా అందించాలని తెలిపారు.ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు.అధికారులు,సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు.జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు.ఈ కార్యక్రమంలో ఏసిజి ఈ మల్లేశం,సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్ సత్యనారాయణమూర్తి నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి,సహాయ సమన్వయకర్త రమాదేవి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అధికారులు,మాస్టర్ ట్రైనర్ జ్యోతి పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి08(సూర్యరేఖ)** ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పోస్టుమార్టం గది నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లోని అవుట్ పేషంట్,ల్యాబ్,వార్డులు,పరిసరాలు,రిజిస్టర్లను పరిశీలించారు .ఓపిలో నమోదు అవుతున్న అనారోగ్య సమస్యల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరిస్తూ సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుత వాతావరణం దృష్ట్యా అధికంగా వచ్చే జలుబు,జ్వర పీడితులకు వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు

## చిగురు నరేష్




**సూర్య రేఖ,జనవరి09(ముస్తాబాద్):** మండలములోని సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా బదనకల్ గ్రామానికి చెందిన చిగురు నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా రాజునాయక్,కార్యదర్శిగా మాచెట్టి లక్ష్మణ్, క్యాషియర్ గా పెండ్యాల మహిపాల్ రెడ్డిలను నియమించుకున్నారు.

# ఘనంగా సింగర్స్ క్రికెట్ లీక్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్










**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** అజీజ్ నగర్ పల్లవిన్ క్రికెట్ స్టేడియంలో సింగర్స్ క్రికెట్ లీగ్ సీజన్ 2 ఘనంగా జరిగింది.బుధవారం మొదలైన ఈ టోర్నీలో మొత్తం నాలుగు టీములు పాల్గొనగా, గురువారం సాయంత్రం ముగిసింది. సింగింగ్ రైజర్స్,సింగింగ్ చాలెంజర్స్ ఫైనల్ లో తడబడగా సింగర్ చాలెంజర్స్ విజేతగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ కోటి,ఆర్పి పట్నాయక్,లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.కోటి ఈ క్రికెట్ ను ఉద్దేశించి మాట్లాడుతూ...సింగర్స్ క్రికెట్ టోర్నమెంట్ జరగటం అనేది ఎంతో గొప్ప విషయం పాటలతో పాటు వాటలలో కూడా ఉల్లాసంగా ఆనందంగా గడపడం ఎంతో ముఖ్యమని,మునుముందు ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర సింగర్ సే కాకుండా అంతర్రాష్ట్ర సింగర్స్ కూడా ఈ టోర్నీలో ఆడాలని ఆ లెవల్లో తీసుకపోవాలని ఆయన పేర్కొన్నారు. ఆర్పి పట్నాయక్ గెలిచిన విజేతల్ని అభినందిస్తూ ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని గెలిచిన విజేతల్ని అభినందిస్తూ ఇరువురు రన్నర్స్,విన్నర్స్ కు ట్రోఫీని అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.ఫైనల్ విజేత అయిన టీం నుండి సింగర్ రేవంత్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మ్యాన్ అఫ్ ది సిరీస్ అవార్డ్స్ లభించాయి. కార్యక్రమం నిర్వహించిన ప్రతాప్ ఈశ్వర్ మారుతి ముత్యం టీంను అభినందించారు.విజయ్,సుందర ఆర్ట్స్ అకాడమీ శ్రీనివాస్,ఆర్థిక సహాయం చేస్తూ క్రీడాకారుల స్ఫూర్తిని పెంచారని తెలిపారు. ఆర్గనైజేషన్ టీమ్ టోర్నీలో పాల్గొన్న ప్రతి ఒక్క సింగర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజేంద్రనగర్ జోన్ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి..

**రాజేంద్రనగర్ జోన్ డీసీపీ గా ఎస్.శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ**

**రాజేంద్రనగర్ జోన్ లోకి రాజేంద్రనగర్, చాంద్రాయణగుట్ట,ఫలక్ నుమా ఏసీపీ డివిజన్లు**




**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ జోన్ డీసీపీ గా ఎస్.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.రాజేంద్రనగర్ డీసీపీగా పనిచేసిన యోగేశ్ గౌతమ్ చేవెళ్ల జోన్ డీసీపీగా బదిలీ కావడం తో ఆయన స్థానంలో ట్రాన్స్కో లో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్,ను రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ తో పాటు రాజేంద్రనగర్, అత్తాపూర్,మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసారు.

**ఇక మీదట హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి రాజేంద్రనగర్..**

ఇప్పటి వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నటువంటి రాజేంద్రనగర్ జోన్ డీసీపీ పరిధి ఇక నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి రానుంది.గురువారం నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ క్రింద తాము పనిచేయాల్సి ఉంటుందని రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ తెలిపారు.

**రాజేంద్రనగర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు..**

రాజేంద్రనగర్ ఏసీపీ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లతో పాటు ఫలక్ నుమా ఏసీపీ పరిధిలోని బహదూర్ పూర,ఫలక్ నుమా, కామాటిపుర,కాలపత్తర్ పోలీస్ స్టేషన్లు, చాంద్రాయణగుట్ట ఏసీపీ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి, బండ్లగూడ,చాంద్రాయణగుట్ట,కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలు రాజేంద్రనగర్ జోన్ పరిధిలోకి రానున్నాయి.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు సింగరేణి సంపూర్ణ సహకారం

**హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సింగరేణి సేవా సమితి స్టాల్ ప్రారంభం..**

**జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ టి.శ్రీనివాస్**



**మందమర్రి,జనవరి08(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ మహిళల ఆర్థిక స్వావలంనకు, స్వయం ఉపాధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఉందని సింగరేణి అందిస్తున్న సహకారంతో మహిళలు స్వయం ఉపాధి బాటలో ముందుకు సాగాలని జనరల్ మేనేజర్ కో–ఆర్డినేషన్ సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో ఆయన సింగరేణి సేవాసమితి స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీలత శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణి సేవా సమితి ద్వారా ఫ్యాషన్ డిజైనింగ్,బ్యాగుల తయారీ వంటి పలు రకాల ఉపాధి శిక్షణలు పొందిన మహిళలు అనేకమంది స్వయంగా ఉత్పత్తులు సాధిస్తున్నారన్నారు.వీటిని విక్రయించడం కోసం, మార్కెటింగ్ మెలకువలు తెలుసుకోవడం కోసం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో గత 2 దశాబ్దాలుగా సంస్థ సేవాసమితి ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని నిర్వహిస్తోందని,తద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఎదుగుదలకు సహకరిస్తుంద న్నారు. సింగరేణి అందించే సహకారంతో మరింత వ్యాపార అభివృద్ధి సాధించాలని సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీలత శ్రీనివాస్ కోరారు. మందమర్రి, రామగుండం ఏరియాలకు చెందిన మహిళల స్వయం శక్తి యూనిట్ల వారు తయారు చేసిన వస్తువులను ఈ విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉంచారు.

# ఏవీఓపీఏ మణికొండ మహిళ విభాగ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల**

**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** సంక్రాంతి సంబరాలు మన సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పడుతాయని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. మణికొండలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు స్నేహ,కార్యదర్శి మహాలక్ష్మి కోశాధికారి దేవిప్రియల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను అల్కాపురి టౌన్షిప్ లో గల స్వామి వివేకానంద పార్క్ లో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్,మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా పట్లోళ్ల రూపారెడ్డి వందనపు శిల్ప,డాక్టర్ హీరన్మై వ్యవహరించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాల మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ విశిష్టాన్ని వివరించారు.సంక్రాంతి పండుగ రైతులకు పాడి పంట ఇంటికి వచ్చిన సమయంలో పూజ చేయడం,ముగ్గులు వేసుకోవడం,ముగ్గుకున్న



విశిష్టత వివరించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ..హిందూ ధర్మం విశిష్టత హిందూ ధర్మంలో ఉన్న పండుగల విశిష్టత హిందూ ధర్మ ప్రకారం సంక్రాంతి పండుగ విశిష్టత సంక్రాంతి పండుగతో పాటు దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాలు సంక్రాంతి ఏఏ పేర్లతో జరుపుకుంటారని వివరించారు. నిర్వాహకులు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు,క్విజ్ తంబోలా,వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరూ నిర్వాహకులు చేసిన ఒక మంచి కార్యాన్ని పొగుడుతూ వాళ్ళని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు ప్రజలకు కాలనీవాసులకు మున్సిపల్ సిబ్బందికి,నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 300 మంది



హాజరైనట్టుగా నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సాహంతో వచ్చే సంవత్సరం సంక్రాంతి సంబరాలను ఇంతకు మించి జరుపుతామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం మహిళా విభాగపు రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప,రాష్ట్ర కార్యదర్శి కాచం నాగరాజు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి పాల్గొన్నారు.

# సైబరాబాద్ ను హైదరాబాద్‌లో కలపవద్దు శేరిలింగంపల్లి జోన్ లోనే కొనసాగించాలి

**బండ్లగూడ జాగీర్ అఖిలపక్ష ప్రజా వేదిక డిమాండ్**

**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌ను హైదరాబాద్ నగరంలో విలీనం చేయాలన్న ప్రతిపాదన సరైంది కాదని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,లు అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ గా ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి సర్కిల్ ను శేరిలింగంపల్లి జోన్లోకి మార్చాలని బండ్లగూడ జాగీర్ అఖిలపక్ష ప్రజా వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం సివైఆర్ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్ష ప్రజావేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హిమాయత్ సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు స్పష్టమైన తీర్మానాన్ని ప్రకటించారు.కొత్తగా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కానీ ఈ సర్కిల్ ను శేరిలింగంపల్లిజోన్ లోకి మార్చాలన్నారు. చార్మినార్ జూన్లోకి మార్చడం వల్ల తాము పూర్తిగా వెనుకబడి పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతూ ఉందని, దీనిని పూర్తిగా ప్రభుత్వం అన్యాయం చేస్తూ చాన్నార్ జోన్లోకి మార్చడం



సరికాదన్నారు.అలాగే సైబరాబాద్ ప్రాంతంలో అనుసంధానమైన తమ ప్రాంతాన్ని హైదరాబాద్ నగరంలోకి మార్చడం అన్యాయమన్నారు. హైదరాబాద్ కమిషనరేట్ లోకి తమ ప్రాంతాన్ని అంతా విలీనం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకమైన భౌగోళిక జనాభా పరిపాలనా అవసరాలు కలిగి ఉందన్నారు.హైదరాబాద్‌లో కలపడం వల్ల భద్రతా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతుందని నాయకులు హెచ్చరించారు.ఇప్పటికే సైబరాబాద్ పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని,దాన్ని మార్చాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం ప్రజలపై భారాన్ని మోపుతుందని ట్రాఫిక్,శాంతిభద్రతలు,సేవల పంపిణీలో గందరగోళం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. గతంలో తమ ప్రాంతాన్ని చేరే లింగంపల్లి జోన్లోకి మార్చారని,అదే జోన్లోకి తమను విలీనం చేయాలన్నారు.తమకు చార్మినార్ జోన్ అనుకూలంగా ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఈ ప్రతిపాదనను వెంటనే




ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మాజీ రైతు సహకార సంఘం ఉపాధ్యక్షుడు అన్నపురెడ్డి మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీశైలం ముదిరాజ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోకన్వీనర్ మహాలింగం గౌడ్,రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్,బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు బీజేపీ పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కె.సదానంద్,మాజీ వార్డ్ సభ్యుడు సురేష్ ముదిరాజ్,మాజీ కార్పొరేషన్ మేయర్ ప్రతినిధి ప్రేమ్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు ప్రశాంత్ నాయక్ భూపాల్ గౌడ్,సురేష్ గౌడ్,గోపాల్ ముదిరాజ్ నిరుడు పవన్ సాయి,భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నరేష్ యాదవ్,అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**బీజేపీ నాయకులు వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బీజేపీ నాయకుడు గోల్కొండ గోశామహల్ ప్రబరి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ లో అయ్యప్ప స్వాములు మండల దీక్ష పూర్తి చేసుకొని ఇరుమూడితో శబరిమలై యాత్రకు ఆటోలో బయలుదేరి వెళ్లారు. శబరిమలైకు వెళ్లిన వారిలో గురుస్వామి జ్ఞానేశ్వర్ గురు స్వామి,కన్నెస్వామి చంద్రమోలీ స్వామి,రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇ.వేణుగోపాల్,మహేష్ తరలివెళ్లారు.




ఈ అయ్యప్ప స్వాములకు బీజేపీ నాయకుడు గోల్కొండ గోశామహల్ ప్రబరి వై.శ్రీధర్ ఆటోకి పూజ కార్యక్రమం చేసి స్వాములకు ఈ యాత్ర దిగ్విజయంగా ముగించుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రాజేంద్రనగర్ మాజీ అధ్యక్షుడు గుంజ బాబు రావు,సతీష్,రాజు,కిరోసిన్ రాజు,ప్రసాద్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరికలు కాంగ్రెస్ పార్టీకి లాభమా నష్టమా.?



**కామారెడ్డి,జనవరి08 (సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గంలో గత వారం రోజులుగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ గెలుపునకు కృషిచేసిన ద్వితీయ శ్రేణి నాయకుల పరిస్థితి ఏంటి అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.కొత్తగా పార్టీలో చేరిన వారికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఇస్తే పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు పరిస్థితి ఏంటి కామారెడ్డి మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆశావావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.దీనికి తోడు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.అధిష్టానం దగ్గర టికెట్టు ఇస్తామంటేనే పార్టీలోకి వస్తున్నామని,పార్టీలో చేరిన వారు చెప్తున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ టికెట్ తెచ్చుకొని గెలవాలని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.ఏది ఏమైనాప్పటికీ ఇతర పార్టీల నుండి వస్తున్న నాయకుల వల్ల పార్టీకి నష్టం కలిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాత్రం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి న్యాయం చేస్తానని చెప్తున్నారు.

## దామరగిద్ద తండాలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం



**దామరగిద్ద,జనవరి08(సూర్య రేఖ) :** నారాయణ పేట్ -కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నారాయణ పేట్ జిల్లా దామర్ గిద్ద మండలం దామరగిద్ద తండాలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయం సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ కు పర్యావరణ అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే చేపట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలించడం కోసం ప్రయత్నం చేస్తే ఆ ప్రాజెక్ట్ ను అడ్డుకొని దక్షిణ తెలంగాణ నీటి హక్కులు కాపాడిన వ్యక్తిగా సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య**



**మంచిర్యాల,జనవరి08(సూర్యరేఖ)** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య అన్నారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డాక్టర్ ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం - 2005 (ఆర్.టి.ఐ.చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు (ఆర్.టి.ఐ) చట్టం ముఖ్య ఉద్దేశాలు,చట్టంలోని ప్రధాన నిబంధనలు,మినహాయింపులు,అప్పీలు విధానం,ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ),సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ),ఫస్ట్ అప్పీలేట్ అథారిటీ (ఎఫ్.ఎ.ఎ)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు.సమాచార హక్కు చట్టం ఆవిర్భావం లక్ష్యాలు పౌరుల హక్కులు,అభ్యర్థన దాఖలు విధానం,రుసుములు కాలపరిమితులు,సమాచార మినహాయింపులు వ్యక్తిగత గోప్యత - ప్రజాహిత అంశాలు,ఫస్ట్ అప్పీల్,సెకండ్ అప్పీల్ ప్రక్రియ,ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ప్రజలకు మరింత పారదర్శక,బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో,ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన,నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి,ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఒక ప్రాణం ఖరీదు రూ.2.50 లక్షలు







**రంగంపేట సర్పంచ్ భర్త,గ్రామ పెద్దల సమక్షంలో నిర్ణయం..**

**కొల్చారం,జనవరి08(సూర్యరేఖ)** ఒక ఆర్ఎంపి వైద్యుడు డబ్బులకు ఆశపడి స్థాయికి మించిన వైద్యం చేయడంతో వైద్యం వికటించి యువకుడు ఐదు రోజుల క్రితం మృతి చెందగా గురువారం సర్పంచ్ భర్త ఆధ్వర్యంలో పంచాయితీ నిర్వహించి సదరు వైద్యుడికి రూ. 2.5 లక్షలు జరిమానా విధించిన సంఘటన కొల్చారం మండలం రంగంపేటలో జరిగింది.గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్న కుకుట్లపల్లి రాజు స్థాయికి మించి వైద్యం చేయడం వల్ల గతంలో ఇద్దరు ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు.ఆ సంఘటనలలో సదరు వ్యక్తుల కుటుంబాలకు జరిమానాలు చెల్లించి కేసులు కాకుండా ఆర్.ఎం.పి వైద్యుడు పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నాడు.ఇటీవల రంగంపేట గ్రామానికి చెందిన కటికే మదర్(40)ఆర్.ఎం.పి వైద్యుడు రాజు వైద్యం వికటించడంతో ఆసుపత్రిపాలై మృతి చెందాడు.ఐదు రోజుల నుండి సదరు వైద్యుడు పరారీలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.గురువారం రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో రంగంపేట సర్పంచ్ భర్త ఆధ్వర్యంలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు గ్రామ పెద్దలు కలిసి పంచాయతీ నిర్వహించారు.ఈ పంచాయతీకి బాధ్యత కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలోని ఆర్ఎంపి వైద్యులు సదరు చికిత్స చేసిన వైద్యుడు వచ్చారు.సదరు ఆర్.ఎం.పి వైద్యులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సదరు ఆర్ఎంపి వైద్యుడు స్థాయికి మించి వైద్య చికిత్సలు అందించడంతో రోగి మృతి చెందాడని రెండున్నర లక్షల రూపాయలు జరిమానా మృతుని కుటుంబానికి చెల్లించాలని పంచాయతీలో తీర్మానించారు.దీంతో కొందరు ప్రాణం ఖరీదు రెండున్నర లక్షల రెండు లక్షల రూపాయలు ఇస్తాం సదరు వైద్యుడు ప్రాణం తిరిగి ఇస్తాడా అంటూ ప్రశ్నించారు.చట్ట ప్రకారం వైద్యుడుపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి శిక్షించాల్సి ఉండగా పంచాయతీ నిర్వహించి రెండున్నర లక్షల రూపాయలు జరిమానా విధించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా..

**సర్పంచ్ కీసర నిర్మలారెడ్డి**





**ఖమ్మం,జనవరి08(సూర్య రేఖ)** : కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో ఎన్నికల లో ఇచ్చిన హామీని సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి నిలబెట్టుకుంటానని సర్పంచ్ కీసర నిర్మలారెడ్డి అన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని హ్యాండ్ బోర్స్ రిపేర్ చేయిస్తున్నందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మొదటి సమస్యగా పంచాయతీ ఆఫీస్ మరమ్మత్తులు మొదలు పెట్టారు. పంచాయతీ ఆఫీసును సుందరంగా మారుస్తున్నందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ కాలనీవాసులు సమక్షంలో 11 వ వార్డ్ నెంబర్ మంచాల శిరోమణి మాధవరావు తో ప్రారంభించారు.ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే ఉప సర్పంచ్,కార్యదర్శి దృష్టికి తేవాలని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.

## నాణ్యమైన ఎరువులు,విత్తనాలు విక్రయించాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**



**రామాయంపేట,జనవరి08(సూర్యరేఖ)** రామయంపేటలోని గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వ ఉన్న ఎరువుల నాణ్యత,బరువు,ధరల పట్టిక,బిల్లుల జారీ విధానం,స్టాక్ రిజిస్టర్ తదితర అంశాలను సవివరంగా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు.రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ ఎరువులు విక్రయించినా,అధిక ధరలు వసూలు చేసినా చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని,ఏవైనా అక్రమాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.కలెక్టర్ వెంట మెదక్ ఆర్డీఓ రమాదేవి,వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎన్నికల సంఘం నియమాలను పాటించాలి





## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట,జనవరి08(సూర్యరేఖ)**రామాయంపేటలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ రమాదేవితో కలిసి పరిశీలించారు.ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూమ్‌లను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచనున్న బ్యాలెట్ పేపర్ల యొక్క భద్రత,సీసీ కెమెరాల ఏర్పాటు,మూడు అంచెల భద్రత,అగ్నిమాపక పరికరాలు,విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్ల ఏర్పాటు,సిబ్బంది కూర్చునే విధానం, ప్రవేశనిష్క్రమణ మార్గాలు కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఓట్ల లెక్కింపు పూర్తిగా పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,పోలీసుశాఖ ఉన్నతాధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం..

**గుండా సంతోష్ నేత**



**కామారెడ్డి,జనవరి08(సూర్యరేఖ)**మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు గుండా సంతోష్ నేత తెలిపారు.బోధన్ మున్సిపాలిటీలో బలమైన నాయకత్వం ఉందని ఆయన అన్నారు.ఆర్మూర్, బాన్సువాడ,ఎల్లారెడ్డి,కామారెడ్డి మున్సిపాలిటీలో బలమున్నచోట పోటీ చేస్తామని ఆయన అన్నారు. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బయోడేటాతో తమను సంపాదించాలని సంతోష్ జనసేన నాయకులకు తెలిపారు.

# పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి





**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**రామాయంపేట,జనవరి08(సూర్యరేఖ)** పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ జిల్లాలో పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో బోధన విధానం,విద్యార్థుల హాజరు, పరీక్షల కోసం తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, బలహీన విద్యార్థులను గుర్తించి అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపర్చేందుకు రోజువారీ పరీక్షలు నిర్వహించాలని తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు మెరుగుపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు.నాణ్యమైన మధ్యన భోజనం అందించాలనీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి. పంచాయతీ కార్యదర్శి,సరిత స్కూల్లో ఉన్న సమస్యల గురించి కలెక్టర్ రాహుల్ రాజుకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 12న ముగ్గుల పోటీలు..

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి08 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్(అండర్ ట్రైనింగ్)నర్వ మండలం ఎంపీడీవోప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల12న,ఉదయం10 గంటలకు నర్వ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఈముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10,000 నగదు, రెండవ బహుమతిగా రూ.5,000,మూడవ బహుమతిగా రూ.2,000 నగదు అందజేయనున్నారు.నర్వ మండలానికి చెందిన యువతులు,మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనాలని ఎంపీడీవో కార్యాలయ అధికారులు కోరారు.

## బహేరన్ లో పోతుగల్ వాసి మృతి..



**ముస్తాబాద్,జనవరి09(సూర్యరేఖ)** పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు గురువారం బహేరన్ దేశములో మృతి చెందినట్టు ఆ దేశానికి చెందిన కంపెనీ అధికారి తెలియజేశారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# విద్యుత్తు అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**మెరుగైన విద్యుత్ మౌలిక సదుపాయాలు.. కల్పిస్తున్నాం..**
**ఎస్ఈ శ్రీరామ్మోహన్**







**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)**ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొనకుండా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆదేశించారు.గురువారం విద్యుత్ ప్రజా బాటలో భాగంగా రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ శ్రీరామ్మోహన్,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్తు రాయితీలను ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాబాటలో ప్రజల నుంచి స్వీకరించిన క్షేత్రస్థాయి సమస్యలను అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను అంచనాలు రూపొందించి అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారని ఎస్ఈ శ్రీరమ్మోహన్ తెలిపారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఈశ్వర్ ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

## డ్రైవింగ్ సమయంలో భద్రతా నియమాలు పాటించండి..
## స్పీడ్ మీటర్లకు అమ్మనాన్న స్టిక్కర్లను అంటించండి..







**నారాయణపేటజిల్లా ప్రతినిధి, జనవరి08 (సూర్యరేఖ)(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో రాష్ట్ర క్రీడా,పశు సంవర్ధక యువజన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈ నెల1వ తేది నుండి ప్రారంభం అయిన కార్యక్రమంలో విద్యార్థులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేశించి మంత్రి మాట్లాడుతూ...మన దేశంలో ప్రతి సెకండ్ కు ఒక ఆక్సిడెంట్ జరుగుతుందని భద్రతా నియమాలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాల నుండి తప్పించుకోగల్గుతామని తెలిపారు. మంత్రి తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.మనం భద్రతా నియమాలు పాటించినా ఎదుటి వారు సేఫ్టీగా రాకపోతే ఇరువురికి ప్రమాదమని తెలిపారు.మన శరీరంలో ప్రతీ అవయవం ముఖ్యమని అందుకే మనం డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి సేఫ్టీ నియమాలు పాటించాలన్నారు.బైక్ లు నడిపేటప్పుడు స్పీడో మీటర్ లకు అమ్మా,నాన్న అని ఉండే విధంగా స్టికర్లను అంటించాలని రవాణా అధికారులకు సూచించారు.లక్ష స్టికర్లకు తానే స్వయంగా డబ్బులు ఇస్తానని,వాటిని ప్రింట్ చేయించి ప్రతీ బైక్ కు అంటించాలని అధికారులను ఆదేశించారు. యువకులు బైక్ లపై స్టంట్లు చేయడం మానుకోవాలని హితవుపలికారు.కోట శ్రీనివాస రావు బాబుమోహన్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అజహరుద్దీన్ వంటి ప్రముఖుల కుమారులు రోడ్డు ఆక్సిడెంట్ లో మృత్యువాత పడ్డారని మంత్రి గుర్తు చేశారు

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు వాస్తవాలు వ్రాయండి

**కలుషిత నీరు..జనం బేజారు వార్తపై జలమండలిద**
**రెడ్ హిల్స్ జీఎం..**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి08(సూర్యరేఖ)**
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని,సమస్యలపై వార్తలు రాసేముందు వాస్తవాలు తెలుసుకొని రాయాలని,ప్రముఖ దినపత్రికలో కలుషిత నీరు..జనం బేజారు మొక్కుబడిగా మరమ్మతులు అనే వార్త ప్రచురితంకబడినదని అందులలో వాస్తవం ఇందిరానగర్ ఒక్క బస్తీలో 5ఇండ్లకు సమస్య ఉందని,సమస్య పెద్దదిగా చూపిస్తూ వాస్తవాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తూ వార్తలు రాయడం కరెక్ట్ కాదు అని జలమండలి రెడ్ హిల్స్ జీఎం జమీల్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జియాగూడ మున్సిపల్ డివిజన్ పరిధిలో సుమారు 40కి పైగా కాలనీలు ఉండగా.. దాదాపు 7వేలకు పైగా నల్లా కనెక్షన్లు ఉన్నాయి.అల్లా బండ రిజర్వాయర్ నుంచి అందిస్తున్నతాగునీరులో శ్రీనీలకంఠనగర్ శివాబాగ్ పుకట్ నగర్, ఇందిరానగర్,భారత్ నగర్ మక్బరా ప్రాంతాల్లో మురుగునీరు సరఫరా అవుతోందని వ్రాసారు. అందులో ఒక్కఇందిరా నగర్ ప్రాంతం 5 ఇండ్లకు సరఫరా అవుతోందని దానిపై పర్యవేక్షణ పనులు సాగుతున్నాయని తెలిపారు.ఒక్క ఇంటి తాగునీటి,సీవరేజి కనెక్షన్ లోపాలతో ప్రాంతంలో తాగు నీరు కలుషితం జరుగొచ్చు.. బస్తీలలో ఆయా ప్రాంతాల ఇంటి తాగునీటి,సీవరేజి కనెక్షన్ ల లోపాలతో తాగు బంద్ ఆయన తరువాత పైపులల్లో ఎయ్యిర్ లాగడం వాళ్ళ ఆప్రాంతంలోని చుటూ పక్కల మూడు లేక నాలుగు ఇంటివారికి మురుగునీరు కొంత సమయం సరఫరా జరుగొచ్చునాని,ఆ తరువాత స్వచ్ఛమైన నీరు వస్తుందని తెలిపారు. వినియోగ దారులు తాగునీటి సీవరేజి కనెక్షన్ పనులు చేయించుకొని సందర్భంలో నాణ్యతతో కూడిన పనులు చేయించి జాగ్రత్తలు పాటిస్తే వారితో పటు పక్కవారికి సమస్యలు తలెత్తవని వారు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..

**దాత రాకొండ గ్రామ సర్పంచ్ పుల్లయ్య.**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి08 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,రాచకొండ గ్రామానికి చెందిన కిష్టాపురం కిష్టప్ప గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ. గురువారం తెల్ల వారు జామున తుదిశ్వాస వదిలారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పుల్లప్ప మరణించిన కిష్టాపురం కిష్టప్ప కుటుంబాన్ని పరామర్శించి,కిష్టప్పకు ఆత్మశాంతి కలగాలని,మట్టి ఖర్చులకు రూ.5వేలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు ట్యాంకు నరహరి,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ లోని విద్యుత్ సమస్యలు పరిష్కరించండి..

**నెమలి అనిల్ కుమార్**
**"బస్తీ బాట"కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ విద్యుత్ శాఖ ఏ.ఈ విజయ పర్యటన**



**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ గురువారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు,విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడ్తున్న పలు బస్తీలు,కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు.సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖా అధికారులు ఏ.ఈ. విజయ,సిబ్బంది కాంగ్రెస్ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాలు పరిశీలన..

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..**
**మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు**



**ఖమ్మం,జనవరి08(సూర్యరేఖ)** మున్సిపల్ కమిషనర్ గురువారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యలు చేపట్టగా,అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలినలో పోలింగ్ బూత్‌ల సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లు,మౌలిక సదుపాయాలపై దృష్టి సారించారు. పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రత్యేక దృష్టి పెట్టారు.మున్సిపాలిటీ పరిధిలోని కల్వర్టులు,డ్రైనేజీలు,రోడ్లు,బహిరంగ ప్రదేశాల శుభ్రతపై శ్రద్ధ పెట్టి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బందిని స్వయంగా పర్యవేక్షించి,మురుగు కాలువలను శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు.పట్టణంలో చెత్తా సేకరణను పక్డబందీగా చేపట్టడం డ్రైనేజీల్లో నీటి నిలిమిని తొలగించడం వంటి అంశాలపై కమిషనర్ ఈ పనుల్లో పాల్గొని,సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి పనులపై దృష్టి పెట్టనున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు..

**ఆలయ ఈవో పెద్దిగారి శ్రీకాంత్**



**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)**ఉప్పల్ వెలుగు గుట్టలోని శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో గురువారం ఉదయం హుండీ లెక్కింపు నిర్వహించారు.మూడు మాసాలకు గాను (3)రూ.90,087/-వేలు వచ్చాయి. హుండీలో జమైన సొమ్ము దేవాలయ బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు నెలకొల్పేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# చైనీస్ మాంజాపై నగరంలో హైదరాబాద్ పోలీసుల కొరడా..రూ.1.24 కోట్ల విలువైన నిషేధిత మాంజా స్వాధీనం

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి08(సూర్యరేఖ)**సంక్రాంతి పండుగ సందర్భంగా పర్యావరణానికి పక్షులకు హాని కలిగించే నిషేధిత చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయాలను అరికట్టేందుకు హైదరాబాద్ నగర పోలీసులు విస్తృత చర్యలు చేపట్టి స్పెషల్ డ్రైవ్లో పెద్ద ఎత్తున నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్.ఐపీఎస్ మాట్లాడుతూ...సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ,ఆనందాల హేళ అని అయితే మన సంతోషం మరొకరి ప్రాణానికి ముప్పుగా పరిణమించకూడదన్నారు. పర్యావరణానికి మనుషుల ప్రాణాలకు హాని కలిగించే 'చైనీస్ మాంజాపై ప్రభుత్వం సంపూర్ణ నిషేధం విధించిందని,నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొందరు గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్నారన్నారు.నగరంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా,గోదాముల్లో నిల్వ చేసినా,అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదని,నిబంధనలు అతిక్రమిస్తే తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తాం అని హెచ్చరించారు.దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేయడంతో వ్యాపారులు ఆన్లైన్ బాట పట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని,ఈ-కామర్స్ వెబ్సైట్లు సోషల్ మీడియా వేదికగా సాగే క్రయవిక్రయాలపై



24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.ఆన్లైన్లో మాంజా కొనుగోలు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్లాస్టిక్,గాజు పెంకులు మెటాలిక్ కోటింగ్ ఉండే ఈ మాంజా వల్ల పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సంప్రదాయ నూలు దారాలనే ప్రోత్సహించాలని కోరారు.ఎవరైనా మాంజా విక్రయిస్తే డయల్ 100 లేదా వాట్సాప్ నెంబర్ 9490616555కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**-కేసులు,స్వాధీనం వివరాలు వెల్లడిస్తూ..**

నగరవ్యాప్తంగా అన్ని జోన్లలో నిర్వహించిన దాడులలో ఇప్పటివరకు మొత్తం 103 కేసులు నమోదు చేసి 143మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.వీరి నుంచి రూ.1,24,52,000 (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల యాభై రెండు వేలు)విలువైన 6,226 మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు.జోన్ల వారీగా సౌత్ వెస్ట్ జోన్ లో అత్యధికంగా 34 కేసులకు 46 మందిని అరెస్టు చేసి రూ.65,30,000 విలువైన 3,265 బాబిన్లను సీజ్ చేశారు.సౌత్ జోన్ లో 27కేసులకు 35 మందిని అరెస్టు చేసి రూ.37,22,000 విలువైన 1,861 బాబిన్లను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.ఈస్ట్ జోన్ లో 18కేసులకు 29మంది అరెస్టులు,రూ.6.02 లక్షల విలువైన 301బాబిన్లు,సౌత్ ఈస్ట్ జోన్ లో 9 కేసులకు10మంది అరెస్టులు,రూ.4.42లక్షల విలువైన 221బాబిన్లు నమోదయ్యాయి.ఇక సెంట్రల్ జోన్ లో 6కేసులు,నార్త్ జోన్ లో 5కేసులు వెస్ట్ జోన్ లో 4కేసులు నమోదయ్యాయని తెలిపారు.ముఖ్యంగా ఈ దాడులలో హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ కీలక పాత్ర పోషించి మొత్తం నమోదైన కేసుల్లో 67కేసులు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలోనే నమోదు కాగా,87మందిని అదుపులోకి తీసుకొని రూ.68.78 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి క్రైమ్స్&సిట్ ఎం.శ్రీనివాసులు,డిసిపిలు కిరణ్ ప్రభాకర్,జి.చంద్రమోహన్,గైక్వాడ్ వైభవ్ రఘునాథ్,అడిషనల్ డిసిపి టాస్క్ ఫోర్స్ అందె శ్రీనివాస్ రావు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## చిన్న ఘనపూర్ లో కోతుల సమస్య తీర్చేది ఎప్పుడు.?



**కొల్చారం,జనవరి08(సూర్యరేఖ)**నూతనంగా జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగణపురంలో ఉన్న కోతుల సమస్యల తీరుస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.సర్పంచ్ ఇప్పటివరకు కోతుల సమస్య తీర్చడం లేదని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇండ్లలో సైతం కోతుల బెడద,స్కూలు విద్యార్థి,విద్యార్థులు కోతులకు భయపడుతున్నారని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం గురువారం ఉదయం మెదక్ నుంచి వచ్చిన టీచర్ స్కూల్లోకి వెళ్దామంటే కోతులను చూసి బస్టాండ్ వద్ద కొద్దిసేపు నిలిచింది.కోతుల బెడద వల్ల విద్యార్థులు భయపడుతున్నారని,గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సైతం వీధిల గుండా కోతుల బెడద ఎక్కువ ఉందని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి కోతుల సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ సంపత్ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపి ఈటల రాజేందర్



**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)** బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్- 2026ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ...ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని,అవసరమైన నిధులు కేటాయిస్తానని తెలంగాణ సంపత్ కు ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ నాయకులు కప్పల దర్శన్ గౌడ్ నాగులు సత్యనారాయణ,దేవేందర్ రెడ్డి,పొట్లూరి వెంకటేష్, శ్రవణ్ నాగరాజు శ్రీనివాస్,సంతోష్,నిఖిల్,ప్రశాంత్, నవీన్ యాదవ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో పర్యటించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్





**ఉప్పల్,జనవరి08 (సూర్యరేఖ)** రామంతాపూర్ శ్రీరామకాలనీలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ గురువారం పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గడప గడపకు ప్రజా ప్రభుత్వం కార్యక్రమం శ్రీరామకాలనీలో ఉత్సాహంగా కొనసాగింది.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ప్రతి గడపకు వెళ్లి వారికి సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు.శ్రీరామకాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్య,గుంతలుగా ఉన్న రోడ్లు వేయించాలని కోరారు.ఈ సందర్భంగా మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ...సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులతో చర్చించి సమస్యలన్నిటిని శాశ్వత పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్, రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి మల్లికార్జున దేవస్థానం చైర్మన్ నామ్ రాజిరెడ్డి పూస సత్తయ్య,మొగిలి లింగం,బెస్త భాస్కర్ అంగాల సందీప్,గాయత్రిగౌడ్, టాబ్బస్సుమ్ బేగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్, భాషపతి కేబుల్ అశోక్,బుగ్గ పరమేష్,చిన్న మమ్మద్ నయీమ్ చోటు బాయ్,శివరాక్,ఎండీ జాంగిర్ ఎన్ఎస్ యుఐ సాయి,అరబింద్ యాదవ్, ఎండీ షఫీ,ఎండీ సిద్దిక్,ఎండీ రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయంలో పి.రమేష్ బాధ్యతల స్వీకరణ





**బెల్లంపల్లి,జనవరి08(సూర్యరేఖ)** బెల్లంపల్లి విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్గా ఇటీవల పదోన్నతి పొందిన పి.రమేష్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శాఖాధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు, సహోద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పి.రమేష్ మాట్లాడుతూ. బిల్లింగ్ మరియు కలెక్షన్ ప్రక్రియల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు.శాఖ ఆదాయం పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## చిల్కానగర్ బీరప్పగడ్డ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గురువారం బీరప్పగడ్డ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. బీరప్పగడ్డ ప్రాంతంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం,లైబ్రరీ రామాలయం ఎదురుగా ఉన్న వీధులలో డ్రైనేజ్ పైప్ లైన్ పూర్తయిన అన్ని వీధులలో వెంటనే రోడ్డు రెస్టోరేషన్ పనులను పూర్తిచేయాలని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది.సంక్రాంతి పండుగలోపు అన్ని వీధులలో రోడ్డు రెస్టోరేషన్ పనులను పూర్తి చేసి ప్రజలకు సంక్రాంతి ముగ్గులు వేసుకునే విధంగా అన్ని రోడ్ల మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పండగకు వారి ఇళ్ళ ముందు ముగ్గులు వేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణగౌడ్,బంటి గౌడ్ బీరప్పగండ బాలు వాటర్ వర్క్స్ సూపర్వైజర్ ఉపేందర్,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ చెల్లింపులు..

**సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్**




**మందమర్రి,జనవరి08(సూర్యరేఖ)**సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎస్)ను త్వరగా చెల్లించడానికి కృషి చేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్2 డాక్టర్ కే.గోవర్ధన్ అన్నారు. ఏరియాలోని జిఎం కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సీఎంపిఎఫ్,పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు.అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని తెలిపారు.బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎం పిఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని వివరించారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 375 రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ (ఫార్మర్ & సర్వైవర్) సెటిల్మెంట్ కాపీలను సంబంధిత అధికారులకు అందచేశారు.ఈ సమావేశంలో ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ,సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎస్ శ్రీనివాస రావు,ఎస్ఎస్ఓలు కే వరప్రసాద్,ఏ.రాఘవేంద్ర కే.వెంకటరెడ్డి,అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# మక్తల్ -నారాయణపేట- కొడంగల్ ఎత్తి పోతల పథకంపై ముగిసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**పథకంతో పర్యావరణానికి ఎలాంటి ముప్పు లేదని ముక్తకంఠంతో ఏకాభి ప్రాయం తెలిపిన ప్రజాప్రతి నిధులు,రైతులు,రైతు సంఘాల సభ్యులు..**





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి8 (సూర్యరేఖ)** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మక్తల్ నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి దామరగిద్ద తండాలో గురువారం ఏర్పాటు చేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.మూడు నియోజకవర్గాల నుంచి మూడు నియోజక వర్గాలలోని 7మండలాల నుంచి ప్రజాప్ర తినిధులు,రైతు సంఘాల నాయకులు,విశ్రాంత ఉద్యోగులు,రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అందరూ ముక్త కంఠంతో నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి పర్యావరణ ముప్పు, విఘాతం లేదని వీలైనంత తొందరగా ఆపథకానికి పర్యావరణ అనుమతులు ఇచ్చి ప్రారంభించాలని ఏకాభిప్రాయాన్ని తెలియజేశారు.ఈకార్యక్రమానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పిసిబి) హైదరబాద్ ప్రాంతీయ కార్యాలయం నుంచి ఈఈ సురేష్ హాజరు కాగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,ఆర్డీవో రామచందర్ నాయక్,నీటి పారుదల శాఖ ఎస్.ఈ శ్రీధర్ పాల్గొన్నారు. పర్యావరణ ప్రజాభి ప్రాయ సేకరణలో భాగంగా ఏడు మండలాల నుంచి వచ్చిన వందలాది మంది సమక్షంలో 28మంది వక్తలు తమ త మ అభిప్రాయాలను వెల్లడించారు. అందరూ మక్తల్ నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులను తొందరగా ప్రారంభించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని,ఆ పథకం పూర్తి చేసి సాగు,తాగు నీరు అందించాలని కోరారు.ఆపథకం చేపడితే పర్యావరణానికి వచ్చే నష్టం ఏమీ లేదని,గాలి నీరు,వాతావరణ కాలుష్యం ఏమీ జరగదని తేల్చిచెప్పారు.ఆ పథకం పూర్తి అయితే పర్యావరణం ఇంకా మెరుగు అవుతుందని తెలిపారు.వెంటనే పథకం ప్రారంభించేందుకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని అధికారి సురేష్ ను వారు కోరారు.చివర్లో అధికారి సురేష్ మాట్లాడుతూ...పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలన్నింటిని నమోదు చేసుకున్నామని,మొత్తం కార్యక్రమాన్ని వీడియో చిత్రీకరణ చేయడం జరిగిందని,మీటింగ్ మినిట్స్ తోపాటు వీడియోను కాలుష్య నియంత్రణ మండలికి సమర్పిస్తామని తెలిపారు.ఆ పథకంలో ఊట్కూర్ గ్రామం ముంపునకు గురయ్యే ఆస్కారమే లేదని,ఊట్కూరు మండల పరిసరాలలో సంచరించే జింకలను సంరక్షణ కేంద్రానికి తరలించేందుకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని నీటి పారుదలశాఖ ఎస్. ఈ.శ్రీధర్ ఓప్రశ్నకు సమాధానంగ బదులిచ్చారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పుట్టి ఈదప్ప,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జీ కుంభం శివకుమార్ రెడ్డి,నీటిపారుదలశాఖ ఈఈ బ్రహ్మ నందరెడ్డి,పర్యావరణ కన్సల్టెన్సీ కరీముల్లా దామరగిద్ద తహసిల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో జయలక్ష్మి,దామరగిద్ద తండా సర్పంచ్ శరణ్ నాయక్,దామరగిద్ద సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డి, బాపన్ పల్లి శ్రీను,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, రైతులు రైతు సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని అందజేసిన బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి







**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కి ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అభయాంజనేయస్వామి చిత్రపటాన్ని కేటీఆర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అభయాంజనేయస్వామి విగ్రహం చాలా అద్భుతంగా ఉందని,భక్తిభావం ఉట్టిపడేలా ఉందని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. త్వరలోనే ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి చిలకనగర్ గుట్టపై కొలువై ఉన్న అభయాంజనేయ స్వామివారిని స్వయంగా దర్శించుకుంటానని కేటీఆర్ మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈరెల్లి రవీందర్ రెడ్డి,కొంపల్లి రాజ్ కుమార్,శనిగరం తిరుమలేష్,ఫోటోల రాజు,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక-కర్షక విధానాలకు నిరసనగా పోరు యాత్ర

**మెదక్ జిల్లా సిఐటియు కార్యదర్శి మల్లేశం, కోశాధికారి కే.నరసమ్మ**



**కొల్చారం,జనవరి08(సూర్యరేఖ)**జనవరి 19తేదీన జరిగే జిల్లా ర్యాలీలో కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చారు. గురువారం ప్రారంభంఅయిన ప్రచార యాత్ర కొల్చారం మండలానికి ఉదయం 11.30 గంటలకు చేరుకున్నది.ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం మాట్లాడుతూ...కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక,రైతు, వ్యవసాయ కూలీ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి అని అన్నారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా జనవరి 8 నుండి11వరకు జీపు జాతాలు అన్ని మండలాలకు ప్రచారం చేసుకుంటూ వెళుతుందని అన్నారు.గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది.చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ,అంబానీ వంటి బడాపెట్టుబడి దారులకు కట్టబెడుతున్నది.అత్యంత ప్రమాదకరమైన 4లేబర్ కోడ్లను అమలు,విద్యుత్ సవరణ చట్టం,విత్తన బిల్లు,విబి-జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి,అణురంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణుచట్టం చేసింది.వీటికి వ్యతిరేకంగా సిఐటియు,తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా జరిగే ఆందోళనల్లో కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు,ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని కోరుతున్నామనీ అన్నారు.29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా సంక్షిప్తీకరించి లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది.ఈ లేబర్ కోడ్ లో పారిశ్రామిక వేతలు కనీస వేతనాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని అన్నారు.కార్మికుల ట్రేడ్ యూనియన్లను పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టారనీ అన్నారు. కార్మికుల కొరకు నాలుగు కోడ్ ల వలన గతంలో 100 మంది కార్మికులు పనిచేసే పరిశ్రమలను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా మార్చిన కోడ్ ల వల్ల ఆ సంఖ్యను 300 కు పెంచారు 300లోపు కార్మికులు పనిచేస్తే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు యజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చేయడం లే ఆఫ్ చేయడం సరైన రక్షణ చర్యలు కల్పించకపోవడం లాంటి స్వేచ్ఛ కల్పించారనీ అన్నారు.వామపక్షాల పోరాటం ఫలితంగా 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలి,ప్రస్తుతం రోజుకి 307 రూపాయలు ఇవ్వాలి కానీ దేశంలో మొత్తం వ్యాయంలో 90శాతం కేంద్రం10శాతం రాష్ట్రాలు భరించాలి ఈచట్టం ద్వారా కరువుల్లో కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరికింది.కానీ ఈ పథకాన్నికి ఏటా 2.5 లక్షల కోట్లు కేటాయించాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈచట్టాన్ని మార్చి ఎత్తివేయడానికి ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.మహాత్మాగాంధీ పేరుని తొలగించి వికసిత్ భారత్ -జీ రామ్ జీ పేరుగా మార్పు చేయడమే కాక రాష్ట్రాలు 10 శాతం నుండి 40 శాతం భరించాలని నిర్ణయించిందని అన్నారు. సమైక్య పోరాటం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి దీనిని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించి పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు రక్షణ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ,మండల కె. కన్వీనర్ చింతల సత్య,కార్మికులు అర్జయ్య శివ్వయ ప్రవీణ్,దుర్గయ్య రవి మహేంద్ర కవిత దుర్గా,తదితరులు పాల్గొన్నారు

## పీఎంశ్రీ పాఠశాల క్రీడా పోటీలో కొండాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ..

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**



**ధన్వాడ,జనవరి08(సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా కేంద్రంలోని గౌండ్ స్కూల్ క్రీడామైదానంలో ఈనెల 7నుంచి 8వరకు నిర్వహించిన జిల్లా స్థాయి పీఎంశ్రీ పాఠశాల క్రీడా పోటీలలో కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్స్‌గా ఘన విజయం సాధించింది. ఈ పోటీల్లో వాలీబాల్ మొదటి బహుమతి కోకోమొదటి బహుమతి,ఫుట్‌బాల్‌మొదటి బహుమతి కబడ్డీమొదటి బహుమతి
సాధించారు.

**-అథ్లెటిక్స్ విభాగంలో..**

లాంగ్ జంప్అరవింద్ (రెండవ బహుమతి),100 మీటర్లుబాలాజీ (మొదటి బహుమతి), షాట్‌పుట్‌దినేష్ (మొదటి బహుమతి)సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ విజయంతో కొండాపూర్ గిరిజన గురుకులం బాలుర బృందం రాష్ట్ర స్థాయి పీఎంశ్రీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజారాం,కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ సంయుక్తంగా తెలిపారు.ఈ అద్భుత ప్రదర్శన పట్ల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఈటీ ఆంజనేయులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ రూపొందించిన క్యాలెండర్ ను మాజీ మంత్రి శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వారి నివాసంలో గురువారం -2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు అంబటి జగదీష్ ముదిరాజ్,కొంపెల్లి రవీందర్ ముదిరాజ్,ప్రతాప్ రెడ్డి, గిరెడ్డి జనార్దన్ రెడ్డి,పంగ సత్యనారాయణ, యువజన నాయకులు మాయ ప్రవీణ్,పాలమాకుల సురేష్ కల్వల సంతోష్ బొబ్బాల నవీన్ రెడ్డి,బైలిక మహేందర్,యువజన మాజీ అధ్యక్షులు సీత రాజు యాదవ్,బిఆర్ఎస్వీ మాజీ అధ్యక్షులు యాసరేని నరేష్ ప్రజాపతి,దాచేపల్లి సాయికుమార్,దాచేపల్లి శివ కుమార్, ఎల్లబోయిన ప్రవీణ్ ముదిరాజ్,సుమన్ పానుగోటి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు సైన్స్ ఫెయిర్..

**పాల్గొన్న కె.వి.ఆర్.**



**కామారెడ్డి,జనవరి08(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యానికేతన్ లో రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసనసభ్యులు కటిపల్లి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.కామారెడ్డి పరిసర ప్రాంతాలలోని సుమారు 8,000 మంది విద్యార్థులు ప్రదర్శనను తిలికించి రాష్ట్రవ్యాప్తంగా వచ్చినటువంటి ఎనిమిది వందల ఎనభై ప్రదర్శనలను పరిశీలనాత్మకంగా పరిశీలించి కొత్త ఆలోచనలను తెలుసుకోవడమే కాకుండా తాము కొత్త ఆలోచనలను ఏ విధంగా చేసుకోవచ్చు స్ఫూర్తి పొందడం జరిగింది ఈ కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి విచ్చేసి ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వ్యక్తిగతంగా ఒక్కొక్క విద్యార్థిని ప్రదర్శన పట్ల అవగాహనను పరిశీలిస్తూ ఆ ప్రదర్శనకు ఆలోచనను ఏ విధంగా పొందారో చర్చించడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ...అవసరం ఆలోచనను రేకెత్తిస్తుందని కాబట్టి విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ తామ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించే దిశగా నిరంతరం కృషి సల్పాలని స్ఫూర్తినింపారు.అంతేకాక ముఖ్యంగా వ్యవసాయానికి మరియు ప్లాస్టిక్ వ్యతిరేకతకు గురుతర బాధ్యత భావి భారత సమాజంగా నేటి విద్యార్థుల పైననే ఉన్నదని ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యావ్యవస్థ పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి దేశ్పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇండియా నుండి మొట్టమొదటగా అమెరికా వెళ్లి ఇంటర్ ప్రిన్యూర్ నో చేపట్టడమే కాకుండా ఎంతోమంది నూతన స్టార్ట్ అప్పులకు ప్రోత్సాహాన్ని అందించారన్నారు.

# రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలి

**హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..**

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ఎస్పీ రాజేష్ చంద్ర**




**కామారెడ్డి,జనవరి08(సూర్యరేఖ)** జాతీయ రహదారి భద్రత మాసోత్స వాల సందర్భంగా జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డిలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశా లల నుంచి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర రహదారి భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని తల్లిదండ్రులు, సమాజానికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని కోరారు.గత ఏడాదితో పోలిస్తే ఈఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లు తెలిపారు.ఈ సంఖ్య మరింత తగ్గేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు వాహనదారులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ... ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్‌తో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు.

# వెంకట్ రెడ్డినగర్ డివిజన్ బాలకృష్ణనగర్ లో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి





**ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)** "బస్తీబాట" కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ విద్యుత్ శాఖ ఏఈ కిరణ్ కుమార్ తో కలిసి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాలకృష్ణనగర్ లో పర్యటించి విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ స్తంభాలు సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్ కరెంట్ కొత్తగా కేబుల్ వైర్, విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న బస్తీలు కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు.సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను ప్రారంభిస్తామ ని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖా అధికారులు, బాలకృష్ణ కాలనీ అధ్యక్షులు స్వామి,కాలనీ అధ్యక్షులు మహమ్మద్ అశ్వత్ గౌరవ అధ్యక్షులు గొలుసు స్వామి,కోశాధి కారి నాగరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసిముక్కు,సైదులు యాదవ్,కాసిం గౌడ్ నాగమల్లయ్య బ్రహ్మయ్య శంభు,రామచందర్, నాగేష్,శంకర్ గౌడ్ నరసింహ రాజేష్ బాలాజీచారి గౌతమ్ భావన చరణ్ పవన్ లింగేష్,రాము,మనోజ్, కన్నా,శ్యామ్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# ఏరియాను సందర్శించిన డైరెక్టర్ తిరుమలరావు





**మందమర్రి,జనవరి08(సూర్యరేఖ)**సింగరేణి డైరెక్టర్ (ఈ&ఎం)ఎం.తిరుమలరావు గురువారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఏరియా పర్యటనకు విచ్చేసిన డైరెక్టర్ కు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏరియాలోని కేకే ఓసిపిని సందర్శించి వ్యూపాయింట్ నుండి పనిప్రదేశాలను పరిశీలించారు.అలాగే పట్టణంలోని మోడల్ పాఠశాల సమీపంలోని 28మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పవర్ ప్లాంట్ పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్లాంట్ లో ఏర్పాటు చేసిన ' బీఈఈఎస్'బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను,పని విధానాన్ని మెరుగు పరుచుకోవడంపై సంబంధిత అధికారులకు సలహాలు సూచనలను అందచేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సోలార్ బి.సీతారామం,ఎస్ఓటు జిఎం వై.విజయశేఖర బాబు,ఏరియా ఇంజనీర్ ఈ&ఎం బాలాజీ భగవతి, జ,ఎజిఎం ఎస్ శ్రీనివాస్,డీజీఎం సోలార్ కార్పొరేట్ ఎం.కేశవరావు,డివైఎస్ఇ ఈఅండ్ఎం ఆర్ నరేష్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్.టి సెల్ చైర్మన్ శంకర్ నాయక్,ను సత్కరించిన కూరాకుల కృష్ణ బృందం



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి08(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఎస్.టి సెల్ చైర్మన్ గా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను నియమించిన సందర్భంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఏకలవ్య ఎరుకల కాంగ్రెస్ అభిమాన సంఘం రాష్ట్ర అద్యక్షుడు కూరాకుల కృష్ణ అద్వ్యర్యంలో బృందం శంకర్ నాయక్,ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూరాకుల కృష్ణ మాట్లాడుతూ... రాజ్యాంగ పరంగా,చట్టపరంగా ఎస్టీ వర్గాల వారికి కల్పించిన సదుపాయాలు,అమలు జరుగుతున్న తీరును విచారించి నివేదికను గవర్నర్ కు సమర్పిస్తుందని ఈ నివేదికను గవర్నర్ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెడతారని తెలిపారు.ఎస్టీ కమిషన్ కు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయన్నారు. కమిషన్ సమక్షంలో ఉండే ఏదైనా ప్రొసీడింగ్ ను ఐపీసీ ప్రకారం జ్యుడీషియల్ ప్రొసీడింగ్ భావించాల్సీ ఉంటుందని తెలిపారు.వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏకలవ్య ఎరుకల కాంగ్రెస్ అభిమాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బూడ సత్యనారాయణ సంగారెడ్డి డిస్ట్రిక్ కాంగ్రెస్ కమిటీ ఎస్.టి సెల్ వైస్ చైర్మెన్ యెల్లయ్య నేతలు శేఖర్, సాయి,శ్రీనివాసులు తదితరులు పాల్గొని శుభా కాంక్షలు తెలిపారు.

## 12గంటలలోనే దొంగతనం కేసును చేదించిన నిజాంపేట పోలీసులు..




**నిజాంపేట,జనవరి08 (సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన యెల్దూర్తి బాల్‌రాజ్‌గౌడ్ తమ ఇంటి ముందు బుధవారం తన పల్సర్ మోటార్ సైకిల్ నెం.టిజీ జివి 08,టిఆర్186, పార్క్ చేసి మరుసటి రోజు ఉదయం చూసేసరికి ఇంటి ముందు ఉంచిన వారి మోటార్ సైకిల్ లేకపోవడంతో గుర్తుతెలి యని వ్యక్తులు దొంగతనం చేసి ఉండవచ్చని గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా ధర్యాప్తు చేస్తూ 12 గంటలలోపే దొంగతనం కేసును చేదించి దొంగతనం చేసిన వ్యక్తిని కప్పలనవీన్ పొలంపల్లి గ్రామం చేగుంట మండల వ్యక్తిగా గుర్తించి దొంగలించిన పల్సర్ బైక్ ని స్వాధీనం చేసుకొని,నవీన్ ను అదుపులో తీసుకున్నట్లు ఎస్.ఐ రాజేష్ పేర్కొన్నారు. ఒక్కరోజులోనే కేసును చేదించిన నిజాంపేట పోలీసులను పలువురు అభినందించారు.

## జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షునికి సన్మానం..




**నిజాంపేట,జనవరి08(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు ఆవుల గోపాల్ రెడ్డి,ని మండల సర్పంచులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచుల పోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... ఈశాన్యం మూలైనటువంటి నిజాంపేట మండల అభివృద్ధికి సహకరించాలన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న మండలం నేడు కాంగ్రెస్ పార్టీకి అవసరం చేసుకోవడం జరిగిందని మండలాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నిజాంపేటకు నాకు అనుబంధనం ఉందని రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, హనుమంతరావు ల సహకారంతో మండల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం,మాజీ సర్పంచ్ అమర సేనారెడ్డి, పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సురా రాములు,ఆకుల మహేష్,రమేష్,సర్పంచులు బాబు,లక్ష్మగౌడ్ కాంగ్రెస్ నాయకులు లింగంగౌడ్, పంజా మహేందర్,చింతల స్వామి మారుతి రవీందర్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్,సామల మహేష్,రమేష్,నాగరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో రూ.86 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి 08(సూర్యరేఖ)** నాచారం డివిజన్లో రూ.86 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.రూ.33 లక్షలతో సాయినగర్ చౌరస్తాలో కాంక్రీట్ పలాజో ఈస్ట్ గేట్ వరకు మరియు సాయినగర్ కమ్యూనిటీ హాల్ వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి,రూ.53 లక్షలతో శ్రీరాఘవేంద్రనగర్ లోని వీధి నెంబర్3,4,5,7లలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ పనులు పూర్తిచేసి రోడ్లకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే,కార్పొరేటర్,లకు సాయి నగర్,శ్రీరాఘవేంద్రనగర్ ప్రజలు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ.రమేష్ బాబు, డిఈ.ఉమామహేశ్వరి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీరాఘవేంద్రనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్,లను సన్మానించిన కోరని బాల్ రాజ్,కోరని దయానంద్







**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్,లను వేరు వేరుగా వారి వారి ఛాంబర్లల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్,బుద్వేల్ మాజీ కౌన్సిలర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరని దయానంద్( డేవిడ్),ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నందిగామ నరసింహ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలబొకే లతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బుద్వేల్ గ్రామ సమస్యలపై కమిషనర్ తో సుదీర్ఘంగా చర్చించినట్టు వారు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలని కమిషనర్ ని కోరడం జరిగిందన్నారు.అందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అధికారులను కలిసిన వారిలో రిజిస్ట్రార్ యాదయ్య,గుంటి శోభ,ఆర్మీ బాబురావు పెద్దేటి వెంకటేష్ గుంటి రాజ్ కుమార్ రాజేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం





**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి బాబుల్ రెడ్డినగర్ నుంచి బృందావన్ కాలనీ వెళ్ళే రహదారి పరిసర బస్తీలలో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జలమండలి,మున్సిపల్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ప్రజలసమస్యలను అధికారులకు వివరించి వాటి పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని పనులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు తెలిపారు.అదే విధంగా జలమండలి అధికారులకు సమస్య పెద్దది కాకముందే డ్రైనేజ్ వ్యవస్థ సరి చేయాలని,త్రాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతుందని స్థానికులు కార్పొరేటర్ కు తెలియజేయడంతో సంబంధిత అధికారులతో పరిశీలించారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండాలని అదే విధంగా త్వరగా పనులను ప్రారంభించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత ఎక్కడ కూడా లోపాలు లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని అధికారులను



ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఇతర డివిజన్ల కంటే మైలార్ దేవ్ పల్లి డివిజన్ ముందంజలో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతూగౌడ్, రమేష్ రెడ్డి,రావుల భాస్కర్,గోపాల్ నాయక్ మధుసూదన్ రెడ్డి, కుర్మయ్య చెన్నమ్మ సీహెచ్ రమేష్,లింగప్ప,శ్రీశైలం సమేత మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జలమండలి సూపర్ వైజర్ లోక్ నాథ్, బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం



**శబరిమలై యాత్రకు బయలుదేరిన 43మంది అయ్యప్ప స్వాములు..**







**రామాయంపేట,జనవరి08(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప దేవాలయం శబరిమలై యాత్ర సందర్భంగా భక్తిశ్రద్ధలతో పరవశించింది. అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.ఈ కార్యక్రమాన్ని కృష్ణమూర్తి గురుస్వామి,పల్లె జితేందర్ గౌడ్ గురుస్వామి మర్కు నగేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం తెల్లవారు జామున ఉదయం 5గంటల నుంచే గణపతి హోమం, అభిషేకాలు,ప్రత్యేక పూజలు భక్తిపూర్వకంగా జరిగాయి.అనంతరం అయ్యప్ప స్వాములకు సంప్రదాయబద్ధంగా ఇరుముడి కార్యక్రమాలు నిర్వహించారు.మొత్తం 43మంది అయ్యప్ప స్వాములు నలభై ఒకటిరోజుల వ్రత దీక్ష పూర్తి చేసి, భక్తిశ్రద్ధలతో ఇరుముళ్లు కట్టుకొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అర్పించారు."స్వామియే శరణమయ్యప్ప"అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగగా అయ్యప్ప భజన కీర్తనలు భక్తుల హృదయాలను కదిలించాయి.మాలలు ధరించిన స్వాములు ఇరుముడులు మోసుకుంటూ శబరిమలై యాత్రకు బయలుదేరిన దృశ్యాలు భక్తులను ఆధ్యాత్మికంగా పరవశింపజేశాయి.ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులు, (స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాముల యాత్రకు శుభాకాంక్షలు తెలిపారు.శబరిమలై యాత్ర నేపథ్యంలో రామాయంపేట శ్రీఅయ్యప్ప దేవాలయంలో సంపూర్ణ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి..

**గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్**



**నిజాంపేట,జనవరి8(సూర్యరేఖ)** మండల ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్ అన్నారు.గ్రామంలో పారిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని గ్రామంలోని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందు చెట్ల మొక్కలు నాటాలన్నారు.గ్రామ అభివృద్ధి చెందితేనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారు కావున గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు ఉప సర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యుడు టంకరి ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

## గ్రామాల వారీగా రైతులకు యూరియా పంపిణీ..



**నిజాంపేట,జనవరి08(సూర్యరేఖ)** మండల రైతులకు వ్యవసాయ అధికారులకు సూచన ఏమనగా రైతుల సౌకర్యార్థం కొరకు యూరియాను పారదర్శకంగా మరియు రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేయడానికి క్రింది విధంగా ప్రణాళిక వేయడం జరిగింది. క్రమ సంఖ్య.కౌంటర్ పేరు.. పాక్స్ నిజాంపేట,నిజాంపేట ఆగ్రోస్ నిజాంపేట-చల్మెడ నందిగామ షౌకత్ పల్లె, షౌకత్ పల్లె తండా,డీసీమ్స్ నిజాంపేట-నార్లపూర్, బచ్చురాజుపల్లె,జెడ్చేరుతండా,కాశీంపూర్, కాశీంపూర్ తండా ఎఫ్పిఓ నస్కల్ -నందగోకుల్,నస్కల్,నగరం,నగరం తండా,రాంపూర్ చిన్న నిజాంపేట,పాక్స్ కల్వకుంట-కల్వకుంట వెంకటాపుర్,రజాక్ పల్లె తిప్పనగుల్ల,పైన తెల్పబడిన సెంటర్ ల నుండి మాత్రమే ఆగ్రామాలకు సంబంధించిన రైతులు యూరియా తీసుకెళ్లగలరు మరియు సెంటర్ ఇంచార్జి యూరియా రాగానే ఏ గ్రామాలు యూరియా కోసం రావాలో కూడా ఆ గ్రామానికి ముందుగానే తెలుపుతాడు కావున రైతులు సహకరించగలరు. యూరియాకు ఎటువంటి కొరత లేదని మరోసారి వ్యవసాయశాఖ నుండి తెలియజేస్తున్నాము.దీనికి రైతులు ఆధార్ కార్డు పాస్ బుక్ జిరాక్స్,కచ్చితంగా తీసుకొనిరావాలి రైతులకు తెలియజేశారు.

## సింగరేణి ఆసుపత్రులలో స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు..

**9 స్పెషలిస్ట్ విభాగాలలో 32మంది వైద్యనిపుణుల నియామకం కోసం ఇంటర్వ్యూలు..**
**పెద్ద సంఖ్యలో హాజరైన అభ్యర్థులు**





**మందమర్రి,జనవరి08 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం కోసం యాజమాన్యం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురు,శుక్రవారాల్లో డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి వీటి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది.జనరల్ సర్జన్ 4పోస్టులు,గైనకాలజిస్ట్ 7పోస్టులు, పిడియాట్రీషియన్ 4,చెస్ట్ ఫిజీషియన్ 3పోస్టులు,ఈ ఎన్టి సర్జన్ 2పోస్టులకు ఇంటర్వ్యూలు జరిపారు.ఈ పోస్టులకు 74మంది అభ్యర్థులు హాజరయ్యారు. శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థీటిస్ట్-7, పాథాలజిస్ట్-1,హెల్త్ ఆఫీసర్-3 సైకియాట్రిస్ట్-1 పోస్టులకు ఇంటర్వ్యూలు జరపనున్నారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది.జిఎం పర్సనల్ ఈఈ,రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్,డాక్టర్ సునీల,తదితరులు పాల్గొన్నారు.

# కుల్సుమ్ పూర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చెయ్యండి






**నాంపల్లి,హైదరాబాద్,జనవరి08(సూర్యరేఖ)**కారావ్ న్ లోని కుల్సుమ్ పూర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటి తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 1500 మంది విద్యార్థులు చదువుతున్నారని పాఠశాల హెఛ్ఎం రుక్మిణి తెలిపారు.కాగా మొఘల్ నగర్ గల ఉర్దూ మీడియంలో చదివుతున్న 86మందితో ఒకే ప్రాంగణంలో కొనసాగించుటకై విద్యశాఖా డిప్యూటీ డిఈఓ పరమేశ్వరమ్మ,డిప్యూటీ ఐఓఎస్ ముస్తఫా ప్రతిపాదనలు తీసుకు వచ్చారని తెలుసుకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులూ దేవర శ్రీనివాస్ బృందం భారీగా చేరుకొని వ్యతిరేకించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్వాన్ లోని కుల్సుమ్ పూర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం కలపడం ఒప్పుకోమని,ఎన్నో సమత్సరాలుగా పాఠశాలను జూనియర్ కళాశాల చెయ్యాలని పోరాడుతుంటే ఉర్దూ మీడియం చేర్చడం దారుణమన్నారు.ప్రభుత్వ ప్రతిపాదనను నాయకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకించారు.ఇక్కడి విద్యార్థులు ఉన్నత చదువులకోసం సుదూర ప్రాంతాలకు వెల్లాసి వస్తుందని,ప్రభుత్వం చొరవ తీసుకోని కుల్సుమ్ పూర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చెయ్యాలని,విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులూ రాధాకృష్ణ,బంగారు ప్రకాష్ అశోక్,రాజా తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాద్ లో చేరిస్తే సహించేది లేదు

ఈ చౌకబారు నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ సర్కిల్ అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉంది..
హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అనే నినాదాలతో నిరసన దీక్షతో దద్దరిల్లింది..
ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ నిర్ణయానికి వెనుకకు తీసుకోవాలి..లేదంటే మరో ఉద్యమం తప్పదు
ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కదం తొక్కిన గులాబీ శ్రేణులు..
రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి







**రాజేంద్రనగర్,జనవరి08(సూర్యరేఖ)**
రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాద్ లో కలపడాన్ని సహించేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,పోరెడ్డి ధర్మారెడ్డి,ల ఆధ్వర్యంలో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కదం తొక్కిన గులాబీ శ్రేణులతో పాటు ఆయన అరాంఘర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొని పార్టీ శ్రేణులకు మద్దతు తెలిపారు.దీంతో హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అనే నినాదాలతో నిరసన దీక్షతో దద్దరిల్లింది.చరిత్రను చెరపొద్దు రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాద్ కు మార్చొద్దు...సైబరాబాద్ లోనే కొనసాగించాలని కోరుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ముందుగా కార్తీక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి నిరసన దీక్షలో పాల్గొన్నారు.అనంతరం పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ఈ చౌకబారు నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ సర్కిల్ అస్తిత్వం కోల్పోయే ప్రమాదంలో పడిందని,ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ఒంటెద్దు పోకడల నిర్ణయం సరైంది కాదని,అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ నిర్ణయానికి వెనుకకు తీసుకోవాలని,లేదంటే మరో ఉద్యమ రూపం దాల్చుతామని హెచ్చరించారు.ఈ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా నాలుగుసార్లు శాసనసభ్యులుగా గెలిచిన ప్రకాష్ గౌడ్ గౌడ్ కు తెలియదా,ఇంత కూడా అవగాహన లేకుండా ఇలాంటి నిర్ణయాలకు ఎలా మద్దతు పలుకుతాడని ప్రశ్నించారు.స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కు ఇప్పటికైనా మేల్కొనాలని రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాదులో కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలను సాగించాలని ప్రభుత్వ ఈ నిర్ణయం వెనక్కి తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ ను కలపడం ద్వారా అభివృద్ధి మొత్తం కుంటుపడిపోతుందన్నారు. హైదరాబాద్లో విలీనం చేయడం ద్వారా రాజేంద్రనగర్ అస్తిత్వం పూర్తిగా కోల్పోతుందన్నారు. హైదరాబాదులో రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ కలపడం వలన టాక్స్ లు మనం కట్టాలి అభివృద్ధి ఎంఐఎం చేసుకుంటుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిలను హైదరాబాద్ లో కలిపే విలీన ప్రతియను విరమించుకోవాలని లేదంటే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీసులు నిరసన దీక్షా శిబిరాన్ని భగ్నం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,పోరెడ్డి ధర్మారెడ్డి సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి డి.రమేష్ ముదిరాజ్,వనం శ్రీరామ్ రెడ్డి, జీవన్ దాస్,నోముల రాము,అక్కెం రాఘవేందర్ యాదవ్,ఎడ్లకాడి సూర్యం,జె. చిత్తారి కే.లక్ష్మీరాజ్ సరికొండ దుర్గేష్,రాజేష్ యాదవ్ ముక్రంఖాన్ జహీర్ ఖాన్ నయీముద్దీన్ మైసిరెడ్డి వెంకటరమణ గంజి రాజు,గుమ్మడి కుమార్ ఎర్లపల్లి ప్రవీణ్ శివారెడ్డి,ప్రసన్న సరితా పద్మ సుగుణ కొంపల్లి జగదీష్ చిరంజీవి బాలరాజ్ యాదవ్,నరేష్ యాదవ్ జనాపూర్ సునీల్ మహేష్,గోపాల్ నాయక్ అశోక్,నాగని సురేష్ మనోహర్ చంద్ర శేకర్ సుమన్ గౌతమ్ రాజు,సర్కిల్ నాయకులు ఉద్యమ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగవత్ సమస్యల పరిష్కరించాలని లోకాయుక్తను ఆశ్రయించిన భగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు

ఫిబ్రవరి 26కు వాయిదా



**ఉప్పల్,జనవరి08(సూర్యరేఖ)**ఉప్పల్ బాగయత్ లో ఉన్నటువంటి సమస్యల మీద -2024లో లోకాయుక్త కోర్టులో కేసు వేయడం జరిగింది.దీనిలో పతివాదులుగా హెచ్ఎండిఏ,అదే జిహెచ్ఎంసి వారిని పేర్కొనడం జరిగింది. గత వాయిదాలలో హెచ్ఎండిఏ వారు కౌంటర్ వేయడం జరిగింది దానికి బదులుగా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కూడా కౌంటర్ వేయడం జరిగింది. గురువారం జస్టిస్ రాజశేఖర్ రెడ్డిని ఉప్పల్ బగాయిత్ లో ఉన్నటువంటి సమస్యలు అయినటువంటి స్ట్రీట్ లైట్స్,రోడ్స్,డ్రైనేజ్, శానిటేషన్ తదితర సమస్యల మీద పరిశీలన కమిషన్ వేయాలని కోరడం జరిగింది. జిహెచ్ ఎంసి వారు రెస్పాండ్ కానందున జస్టిస్ రాజశేఖర్ రెడ్డి చివరి అవకాశంగా జిహెచ్ఎంసి వారు కౌంటర్ దాఖలు చేయాలని నోటీసు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.తదుపరి వాయిదా 25 ఫిబ్రవరి 2026 నాటికి వాయిదా వేశారు.జిహెచ్ఎంసి వారు రెస్పాన్స్ కానీ ఎడల కమిషన్ వేసి పరిశీలిస్తామని తెలిపారు. సభ్యులు మేకల మధుసూదన్ రెడ్డి,పవన్ గణేష్ రంగనాథ్,లు పాల్గొన్నారు.

## కన్నెపల్లిలో గంజాయి పట్టివేత.. ముగ్గురిపై కేసు




**కన్నెపల్లి,జనవరి08(సూర్యరేఖ)** కన్నెపల్లి సబ్‌స్టేషన్ వద్ద వాహనాల తనిఖీల్లో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు.ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వచ్చిన ఇద్దరిని తనిఖీ చేయగా వారి వద్ద 20 గ్రాముల గంజాయి లభ్యమైంది.వారు చింతపూడి గ్రామానికి చెందిన సుందిళ్ల ప్రభాకర్ (22),లింగాల గ్రామానికి చెందిన రౌతు మారుతి (25)గా గుర్తించారు.విచారణలో గంజాయిని బెల్లంపల్లి రాడగంబాల బస్తీకి చెందిన పిడుగురాళ్ల చందర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు.దీంతో చందర్‌ను అదుపులోకి తీసుకుని సోదా చేయగా అతని వద్ద 100 గ్రాముల గంజాయి దొరికింది.ముగ్గురిపై కేసు నమోదు చేశారు.గంజాయి సేవనము,విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తాండూర్ సీఐ దేవయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూరు సీఐ దేవయ్య కన్నెపల్లి ఎస్ఐ కె.భాస్కరరావు పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్గం జన్వాడ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన మిత్రులు..



**నాగల్ గిద్ద,జనవరి08(సూర్యరేఖ)** నాగల్ గిద్ద పరిధిలోని గాడ్గం జన్వాడ సర్పంచ్ గా రెండోసారి ఎన్నికైన అనిల్ పటేల్ ను గురువారం శివ కాన్పూర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అనిల్ పటేల్ కు పూలు శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గురుకొట్టే శ్రీకాంత్, గుణవంతురాయ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందెంలు ఆడుతున్న స్థావరంపై పోలీసుల దాడులు..

-మరికల్ ఎస్సై రాము



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి08 (సూర్యరేఖ):**శ్రీగురువారం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్తనూర్ గ్రామ శివారులో కొంత మంది డబ్బులు పందెం పెట్టుకుని కోడి పందాలు ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్,మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి19 మందిని పట్టుకొని,వారి వద్ద నుండి 3 కోడి పుంజులను,14 ద్విచక్ర వాహనాలను,15 వేలు,16 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి,గేమింగ్ ఆక్ట్ పై 19 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు.మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు ఆడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## వాసవి క్లబ్ అధ్యక్షురాలిగా తమ్మిశెట్టి మంజుల



**మందమర్రి,జనవరి08 (సూర్యరేఖ)** ధృవీకృత సామాజిక సేవ సంస్థ వాసవి వనిత క్లబ్ పట్టణ అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన తమ్మిశెట్టి మంజుల ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం మాలతి,కోశాధికారిగా గంప శ్రీదేవి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు తమ్మిశెట్టి మంజుల మాట్లాడుతూ. వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. క్లబ్ అభివృద్ధికి మహిళల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమే స్పష్టం చేశారు. నాపై నమ్మకంతో మరోసారి అధ్యక్షురాలుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# బెల్లంపల్లి శ్రీచైతన్య పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు







**బెల్లంపల్లి,జనవరి08(సూర్యరేఖ)** బెల్లంపల్లి శ్రీ చైతన్య స్కూల్లో రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపల్ ఓ.రాజేష్ తెలియజేశారు. చిన్నారులు రైతుల వేషాధారణలో కూరగాయలను అమ్ముతు వివిధ కూరగాయలను పండించే విధానాన్ని చిన్నారులు వివరించారు. ప్రిన్సిపల్ ఓ.రాజేష్ మాట్లాడుతూ...దేశానికి అన్నం పెట్టే రైతును గౌరవించడం మనందరి బాధ్యత అని, మనం తినే తిండి వెనక రైతు పడే కష్టం మర్చి పోకూడదని తెలియజేశారు. వృత్తులన్నిటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని,అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున రైతులందరికీ మనం ఎప్పటికీ ఋణపడి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సతీష్,ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు సౌజన్య, పల్లవి ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తెలుపాలి

సిఐటియూ నాయకులు




**మందమర్రి,జనవరి08(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తెలుపాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) ఏరియా ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను ఈ నెల17 వ తారీఖున మందమర్రిలో నిర్వహించనున్న సందర్భంగా ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్లో ఏరియా ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ, సివిల్ డిపార్ట్మెంట్ పర్మనెంట్ కాంటాక్ట్ కార్మికులతో కలిసి గౌరవ అధ్యక్షులు సత్తయ్య చేతుల మీదుగా గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో యూనియన్ల మనగడకు ప్రమాదం ఏర్పడుతున్నం దున కార్మికులందరూ ఏదైనా ఒక యూనియన్లో చేరి కార్మిక సంఘాలను కాపాడుకొని కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలకు ముందే సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను అసెంబ్లీలో చర్చించామని దాటవేయకుండా పరిష్కరించాలని అలవెన్స్ లపై ఆదాయపు పన్ను మాఫీకి సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కావాలని,దాటవేయడం సరైనది కాదని కార్మిక సంఘాలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని,సంఘం యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించామన్న వాటికన్నా సర్కులర్లు ఇవ్వాలన్నారు.మందమర్రిలో 17వ తారీఖున జరుగు రాష్ట్ర మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకులతో పాటు కోల్ వర్కర్ ఫెడరేషన్ నాయకులు వేజ్ బోర్డ్ మెంబర్లు హాజరవుతారని కార్మికులు పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రాజ్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ కుమారస్వామి,సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు పాల్గొన్నారు.

# కొల్చారంలో మద్యం అమ్మకాలు నిషేధం






గ్రామ పంచాయతి కార్యాలయము-కొల్చారం
మం॥ కొల్చారం, జి॥ మెదక్.
గ్రా॥ శ్రీ దేవన్నగారి శేఖర్ పటేల్
సర్పంచ్
సెల్: 9963275669
9492561139
తేది: 08-01-2026

శ్రీయుత గౌరవ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్/ఎక్సైజ్ ఇన్స్పెక్టర్
కొల్చారం జిల్లా-మెదక్ గారలకు

అయ్యా! విషయము:- కొల్చారం గ్రామపరిధిలో మద్య పాన నిషేధము అమలుపరుచుటగురించి

పై విషయము ద్వారా తమరికి తెలియజేయునది ఏమనగా కొల్చారం గ్రామ రెవెన్యూ పరిధిలో మరియు గ్రామ కంఠము పరిధిలో గాని 26-01-2026 నుండి పూర్తి స్థాయిలో మద్యపాన నిషేధము చేయుటకు గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించనైనది.

1)
2)
3)
4)
5)
6)
7)
8)

K. Rohi
సర్పంచ్

నూతన గ్రామ పంచాయతీ బాడీ మీటింగ్ లో నిర్ణయం..

**కొల్చారం,డిసెంబర్08(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ ఫోరం గురువారం మొదటి గ్రామపంచాయతీ బాడీ మీటింగ్ లో నూతనంగా తీసుకున్న నిర్ణయం కొల్చారం గ్రామంలో మద్యం అమ్మకాలు జనవరి 26 నుండి కొల్చారం గ్రామంలో మద్యం అమ్మకాలు ఎవరు చేయకూడదని ఏకగ్రీవంగా తీర్మానాన్ని చేశారు. ఎవరైనా గ్రామంలో మద్యం అమ్మకాలు చేపడితే వారిపై చర్యలు తీసుకుని 20వేల నుండి 30వేల వరకు జరిమానా విధించే విధంగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్,ఉపసర్పంచ్ కోరంపల్లి రాణిగోపి వార్డు మెంబర్లు కృష్ణ,అంజనిపుత్ర శేకులు,వనమాల రాణి శ్రీధర్,చింతల లక్ష్మీకృష్ణ గడ్డం హేమలత, యాదాద్రి,ఎర్రోళ్ల సంపూర్ణ శ్రీను చింతల బాలమణి, భాగేష్,నేరెళ్ల సత్యనారాయణ యాదగిరి,ప్రవీణ్, గ్రామ సెక్రెటరీ అంజయ్య కారోబార్ ప్రభాకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం..

సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి



**ఖమ్మం,జనవరి08(సూర్యరేఖ)**విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని సిజిఆర్ఎఫ్1చైర్మన్ వేణుగోపాలచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 11/33 కె.వి సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో డిఈ రాములు పర్యవేక్షణలో సబ్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సత్తుపల్లి,వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు దృష్టికి పలు సమస్యలు వచ్చాయన్నారు.కేబుల్ డ్యామేజులు,కరెంటు పోల్స్ నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా వైర్ మార్పులు, సర్వీస్ వైర్ షిఫ్టింగులు,కరెంటు పోల్స్ నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న వైర్లు గురించి,అప్ అండ్ డౌన్ వోల్టేజ్ లు తదితర ప్రాబ్లమ్స్ పై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు.విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరిస్తామన్నారు. లాంగ్ లెన్త్ వైర్ల సంరక్షణకు ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని,తద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు.వినియోగదారుల నుంచి70 ఫిర్యాదులు వచ్చాయని, డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని వి.నియోగదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఈలు శరత్, హనుమంతరావు అనిల్,అంకారావు,విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ పోరాన్ని సన్మానించిన శ్రీను



**కొల్చారం,జనవరి08(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ పోరాన్ని సన్మానించిన సాకలి శ్రీను, గ్రామ సర్పంచ్ దేవన్నగారు శేఖర్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు మరియు పంచాయతీ సిబ్బంది అలీనీ శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొల్చారం సెక్రటరీ అంజయ్య కారోబార్,ప్రభాకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్




**ఖమ్మం,జనవరి08(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ శాంతినగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నందు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు ఆధ్వర్యంలో వృద్ధులకు 85 రగ్గులు పంపిణీ చేయడం జరిగింది.ఫౌండేషన్ వారు చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఎంబిబిఎస్,చదివే 5 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి, ధాతలకు వరకా రామారావుకి గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,గుర్రాల సుదీర్, కేవీ,కె.వీరాస్వామి,కె.శ్రీను,దుర్గారావు,కోట శ్రీను, జయరాజు ఎం.ముకేశ్,కె.వీరేంద్ర,కే.ఉపేంద్ర,టీ. భాస్కర్ రావు, ఎం.సతీష్,టీ.రాంబాబు,కే.కృష్ణ మరియు ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ,వేము దినకర్ పాల్గొన్నారు.

## తల్లాడ మండలం లక్ష్మీపురంలో పలు కుటుంబాలను పరామర్శించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్

**ఖమ్మం,జనవరి08(సూర్య రేఖ) :** ఇటీవల కాలంలో లక్ష్మీపురంలో అనారోగ్యంతో మృతి చెందిన శీలం చిన్న రామిరెడ్డి,చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్,సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను,లక్ష్మీపురం గ్రామ ఉప సర్పంచ్ బండి బాలశౌరి,శీలం మల్లారెడ్డి,షేక్ మీర్జా,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## దామరచెరువులో యువకుడు అదృశ్యం..

రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు..



**రామయంపేట,జనవరి08 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన యువకుడు అనుమానాస్పదంగా అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదిదారు దండు గంగ రాజు (32), తండ్రి చంద్రయ్య కులం ముదిరాజ్,వృత్తి వ్యవసాయం నివాసం దామర చెరువు గ్రామం, రామాయంపేట మండలం ఆయన తెలిపిన వివరాల ప్రకారం,తన తమ్ముడు దండు రాజేందర్ (25),తండ్రి చంద్రయ్య,కులం ముదిరాజ్,వృత్తి ప్రైవేట్ ఉద్యోగం, 07-01-2026 తేదీన సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో ఏడుస్తూ తన తల్లి భారతమ్మతో "అమ్మాడనీకు ఒక్కడే కొడుకు ఉన్నాడు నేను ఇల్లు వదిలి వెళ్లిపోతున్నాను" అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడని పేర్కొన్నారు.ఈ విషయం తల్లి ద్వారా తెలుసుకున్న అనంతరం,గంగరాజు తన సోదరుడి కోసం బంధువుల ఇళ్లలో,పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎక్కడా ఆచూకీ లభించలేదన్నారు.రాజేందర్ వెళ్లినప్పటి నుంచి అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గల్లంతు కేసుగా నమోదు చేసి,యువకుడి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.యువకుడి గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్

## కేటీఆర్‌కు పొంగులేటి సవాల్

**ఖమ్మం :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పు లేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?" అంటూ ప్రశ్నించారు.



**22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు**

సంక్రాంతి వేళ రాష్ట్ర ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లను నిర్మించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి వ్యక్తికి సొంతింటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో ప్రతి సవంత్సరం 2 విడతలుగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందన్నారు. అలాగే ఇళ్లు మొదటు పెట్టిన ప్రతి ఒక్కరికి బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఇతర ఎమ్మెల్యేలు సైతం రాష్ట్రంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని తన దృష్టికి తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. దాంతో పాటు ఇంతకు ముందు గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. వాటిపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు.ఇదిలా ఉండగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కడితే కమీషన్ వస్తుందని ఆలోచించిన గత ప్రభుత్వం.. పేదవాడి సొంతింటి కళను మాత్రం పట్టించుకోలేని విమర్శించారు. గృహ నిర్మాణ శాఖను సైతం నాశనం చేసిందని ఫైర్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందన్నారు.

# 32 కమిటీలతో కవిత పార్టీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సంస్థను స్వతంత్ర రాజకీయ శక్తిగా మార్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి ఎజెండా కమిటీ సభ్యులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం ఒక సాంస్కృతిక సంస్థగా కాకుండా, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించే రాజకీయ పార్టీగా జాగృతి రూపాంతరం చెందబోతోందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలను అధ్యయనం చేయడానికి కవిత ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రాథమిక నినాదంతో పాటు మొత్తం 32 కీలక అంశాలపై ఈ కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి బ్లూప్రింట్‌ను సిద్ధం చేయడమే ఈ కమిటీల ప్రధాన బాధ్యత. కేవలం ప్రాంతీయ పార్టీగానే కాకుండా, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, జాగృతి కోసం ఒక సరికొత్త , అత్యంత ప్రజాస్వామ్యబద్ధమైన రాజ్యాంగాన్ని రూపొందించాలని కవిత నిర్ణయించారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం, పారదర్శకత ఉండేలా నిపుణుల కమిటీ ఈ ముసాయిదాను సిద్ధం చేస్తోంది. ఇది రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని ఆమె భావిస్తున్నారు.



కమిటీలు ఈనెల 17వ తేదీలోకా తమ నివేదికలను వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నేతృత్వంలోని స్టీరింగ్ కమిటీకి సమర్పించాల్సి ఉంటుంది. ఆ నివేదికల ఆధారంగా రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి, పార్టీ అధికారిక ప్రకటన , భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగానే తమ రాజకీయ ప్రయాణం ఉంటుందని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, ప్రజల గొంతుకగా నిలిచే మరో శక్తి అవసరమని జాగృతి భావిస్తోంది. గత ప్రభుత్వాల లోపాలను ఎత్తిచూపుతూనే, ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను ప్రజల ముందు ఉంచడం ద్వారా బలమైన రాజకీయ పక్షంగా ఎదగాలని కవిత వ్యూహరచన చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ 'జాగృతి' రాజకీయ ప్రస్థానం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం

**బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**

**ఓ౦ం మేఘారెడ్డి**

**వనపర్తి :** దివ్యాంగులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు గాను రేవంత్ సర్కార్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జిల్లాలోని 730 మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత సంవత్సరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ భవనానికి 1000 గజాల స్థలం కేటాయించడం జరిగిందని, అట్టి స్థలంలో భవన నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు.దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని, సమాజంలోని అన్ని రంగాల్లో సకలాంగులతో సమానంగా పోటీ పడుతున్నారని కొనియాడారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యం అయినప్పటికి దివ్యాంగులకు ఇస్తామని ఏదైతే మేనిఫెస్టోలో పొందుపరిచామో వాటిని ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా తరపున జిల్లాలోని దివ్యాంగులకు 70.73 లక్షల విలువ గల ఉపకరణాలు 728 మంది దివ్యాంగులకు ఇస్తున్నందుకు యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ కార్పొరేషన్లు సి.ఎస్.ఆర్., ఎ.డి.బి నిధులు వనపర్తి జిల్లాకు అత్యధికంగా కేటాయించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.అనంతరం దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 మందికి ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలింకో డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, గ్రిడ్ కార్యనిర్వహక సంచాలకులు యం.కె. రమేష్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి. డబ్ల్యు. ఒ సుధారాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుఫిన్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ లో బీజేపీ ఛీఫ్ రామచంద్రరావు పర్యటన

**వరంగల్ :** వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు కు ఘన స్వాగతం లభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో పర్యటించడం తనకు ఎంతో గర్వకారణమని రాంచందర్ రావు తెలిపారు. వరంగల్కు భారతీయ జనతా పార్టీకి ఒక ప్రత్యేకమైన భావోద్వేగ అనుబంధం ఉందని ఆయన గుర్తుచేశారు. 1984లో భారతీయ జనతా పార్టీకి లోక్సభలో కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్న కష్టకాలంలో, ఆ రెండు సీట్లలో ఒకటి వరంగల్ జిల్లాకు చెందిన జంగారెడ్డి విజయంగా నిలిచిందని ఎన్. రాంచందర్ రావు గుర్తు చేశారు. అటువంటి కీలక సమయంలో కూడా పార్టీకి అండగా నిలిచిన చారిత్రక నేల వరంగల్ అని అన్నారు. అలాంటి వరంగల్ భూమిపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కాషాయ జెండాలతో, జై బిజెపి నినాదాలతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో రాంచందర్ రావు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు చూపించిన ఉత్సాహం, అచంచలమైన నిబద్ధత తనకు మరింత ప్రేరణనిచ్చిందని తెలిపారు. వరంగల్ బిజెపి కుటుంబ సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తరువాత అయన భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం గొప్ప ఆధ్యాత్మిక శక్తిని అందించిందని, పార్టీ ప్రయాణానికి ఇది ఒక ఆశీర్వాదంలా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణలో బారతీయ జనతా పార్టీ ప్రయాణం మరింత వేగంగా, బలంగా సాగాలని ఆకాంక్షించారు. మాతృభూమికి మరింత గొప్పగా సేవ చేయడానికి బిజెపి కార్యకర్తలందరికీ శక్తి, ధైర్యం, జ్ఞానం ప్రసాదించాలని భద్రకాళి అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.




## స్పీకర్ గడ్డం ప్రసాద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోరని దయానంద్





**రాజేంద్రనగర్,జనవరి08 (సూర్యరేఖ)** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్) మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సహకరించాలని కోరారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నందిగామ నరసింహ,తదితరులు ఉన్నారు

## రైతు ఉత్పత్తి దారుల ద్వారా సహకార సంఘాల ప్రగతి

**జిల్లా సహకార అధికారి సి.మనోజ్ కుమార్**

**జగిత్యాల :** రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి మరింత సులభతరం అవుతుందని జిల్లా సహకార అధికారి సి.మనోజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో ఎఫ్పీఓ (రైతు ఉత్పత్తి సంస్థ)లుగా ఎంపికైన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు సామర్థ్య పెంపుదల( కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్) ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న జగిత్యాల జిల్లాలో ఎఫ్పీఓ ల ద్వారా సహకార సంఘాలు రైతులకు చేరువ కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అభివృద్ధి మార్పులకు శ్రీకారం చుట్టాలని ఎఫ్పీఓ లను కోరారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అనుసరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు కావలిసిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు అవసరమైన విత్తనాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎఫ్పీఓ సభ్యత్వ నమోదు లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన రాయికల్ సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జ్ సాయి కుమార్ గౌడ్, కార్యదర్శి రవి ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ కాకతీయ సహకార శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఫ్పీఓ ల ద్వారా జిల్లాలో రైతులకు జాతీయ స్థాయిలో మార్కెట్లు అందుబాటులో వస్తాయన్నారు. ఎఫ్పీఓ ల ఏర్పాటు లో జగిత్యాల జిల్లా రాష్ట్రం లో రెండో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుసరి శ్రీనివాస్,బీర్పూర్,రాయికల్ పాక్స్ మాజీ అధ్యక్షులు రాంచందర్ రావు, మల్లా రెడ్డి, ఇతర సంఘ సభ్యులు, సహకార శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వెయ్యికి పైగా చోరికి గురైన సెల్ ఫోన్లు..!

**రికవరీ చేసిన మల్కాజ్ గిరి కమిషనరేట్ పోలీసులు..**

**మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న/దొంగిలించబడిన 1039 మొబైల్ ఫోన్ల రికవరీ**

మల్కాజిగిరి పోలీసులచే రూ. 2 కోట్ల 8 లక్షల విలువైన ఫోన్లు స్వాధీనంఈ రోజుల్లో మొబైల్ పరికరాల వాడకం పెరగడం వల్ల మొబైల్ ఫోన్ల దొంగతనాలు/పోగొట్టుకోవడం పెరుగుతున్నాయి. తర్వాత ఈ ఫోన్‌లను వివిధ వ్యక్తులు రకరకాల మార్గాల ద్వారా పొంది ఉపయోగిస్తున్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (అఇఎఖీ) అనేది ఇటువంటి మొబైల్ ఫోన్‌లను గుర్తించడానికి ఒక సౌకర్యం.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీ అవినాష్ మొహంతి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (అఇఎఖీ) పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న/దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను రికవరీ చేయడానికి సిసిఎస్ ఎల్బీ నగర్ మరియు మల్కాజిగిరిలో ఐటి సెల్ సహాయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందాలు ఆరు నెలల వ్యవధిలో రూ. 2 కోట్ల 8 లక్షల విలువైన సుమారు 1039 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేశాయి.

## రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి భాద్యత

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ? 2026**

**బైక్ ర్యాలీ విజయవంతం**

**జగిత్యాల :** రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి భాద్యత ఆని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.జిల్లాలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ? 2026 బైక్ ర్యాలీని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదన్నారు.వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది.హెల్మెట్ ధరించండి ? ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)బి.ఎస్. లత, జిల్లా అధికారులు, రవాణా శాఖ, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారించిన సిట్**

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణ ముగిసింది. అడిషనల్ ఎస్పీ తిరుపతన్న , మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను కలిపి సిట్ బృందం విచారణ చేసింది. బీఆర్ఎస్ హయం లో ఎస్ఐబీ కి రెండు ప్రయివేటు నంబర్లు ను జైపాల్ యాదవ్ ఇచ్చారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,